AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.17/ఎస్.పి/తెలంగాణ తేది: 16-06-2020

# భారత దేశంలో శ్రీ సత్యసాయి యువతకు ఒక ప్రత్యేక కార్యక్రమం

## (అఖిల భారత అధ్యక్షుల వారి ఆదేశములతో)

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

నేను ఈ మధ్యన రాష్ట్ర యూత్ కో-ఆర్డినేటర్లతో, థింక్ ట్యాంక్ సభ్యులతో నిర్వహించిన ఆన్ లైన్ కాన్ఫరెన్సులో భారత దేశంలోని సాయి యువత మదిలో ఈ క్రింది విషయాలపై అనేక సందేహాలు ఉన్నాయని గుర్తించాను.

1) శ్రీ సత్యసాయి సేవాసంస్థల నియమ నిబంధనలు
2) సంస్థ పరిపాలన క్రమము (అడ్మినిస్ట్రేషన్ సెటప్)
3) సంస్థలో పాటించవలసిన క్రమశిక్షణ
4) సంస్థ నిర్వహించు సేవా కార్యక్రమాల ప్రణాళిక / నిర్వహణ
5) సభ్యులు చేయవలసిన వ్యక్తిగత సాధన.

ఈ విషయం తెలుసుకున్న తర్వాత సాయి యువతతో ముఖాముఖి / నేరుగా సంబంధం కలిగి ఉండడం అత్యంత ఆవశ్యకం అని నేను అనుకున్నాను. ఈ విషయంలో వ్యక్తిగత సాధనపై అవగాహన ఉన్న పెద్దల, జాతీయ కో-ఆర్డినేటర్ల, రాష్ట్ర అధ్యక్షుల సహకారం కోరుతున్నాను.

యువత మదిలోని సందేహములకు ఈ ఫార్మాట్ లో నెలవారీ న్యూస్ లెటర్ ద్వారా సమాదానములు అందించబడును. శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రెస్ మరియు జాతీయ మీడియా కో-ఆర్డినేటర్లు అఖిల భారత అధ్యక్షుల ఆఫీస్ వారు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆధ్యాత్మిక సాధనా పరమైన ప్రశ్నలకు సంబంధిత పెద్దలు, పరిపాలన సంబంధిత ప్రశ్నలకు అఖిల భారత అధ్యక్షులు (రాష్ట్ర అధ్యక్షులు, అఖిల భారత అధ్యక్షుల ఆఫీస్ వారి సహాయ సహకారాలతో) సమాదానం ఇస్తారు. ఈ విషయంపై తయారు చేసిన ఒక వీడియో ప్రోమో జతపరచబడినది. దీనిని రాష్ట్రములోని ప్రతి యువజన సభ్యులకు చేరవేయండి.

వీడియో ప్రోమో లింక్ : **https://youtu.be/HBNUYVXJmEU**

- రెండవ పేజీ

Love All
D.No. 12-667/2, Near 7 Hills High School, Mancherial - 504208
Hyderabad Off : H.No.2-2-3/7, 'SIVAM' , New Nallakunta, Hyderabad-500 044
www.ssssots.org
Serve All

యువత తమ ప్రశ్నలను హిందీలో లేదా ఆంగ్లములో 2haip@ssssoindia.org (మెయిల్ ద్వారా) అడిగి తెలుసుకోవచ్చును. 18-35 సంవత్సరముల వయస్సు ఉన్న సాయి యువతకు మాత్రమే ఈ అవకాశం. తమ హృదయం ద్వారా ప్రేరితమైన, వాస్తవముగా అవసరమగు ప్రశ్నలు మాత్రమే అడుగవలెను. ఇది కేవలం శ్రీ సత్యసాయి సేవా సంస్థల యువజన విభాగ సభ్యుల లబ్ధి కొరకు రూపొందించిన ప్రైవేట్ కార్యక్రమమని గుర్తుంచుకొనవలెను. ప్రశ్న అడుగు యువజన సభ్యుడు/సభ్యురాలు తమ పేరు, సమితి, జిల్లా, రాష్ట్రం తప్పక తెలియపరచవలెను. ఈ ప్రశ్నలన్నీ యువజన సభ్యుల సందేహములు తీర్చు వ్యక్తిగతం (ప్రైవేట్) మాత్రమే, అనగా అఫీసియల్ కాదని గుర్తించుకోవాలి. ఈ ప్రశ్నలన్నీ గుప్తంగా, భద్రంగా ఉంచబడతాయి. ప్రాంతీయ భాషలో అడిగిన ప్రశ్నలను తర్జుమా (ట్రాన్స్లేట్) చేయుటకు రాష్ట్ర యూత్ కో-ఆర్డినేటర్ సహాయము తీసుకోబడుతుంది. ఈ హెచ్2హెచ్ న్యూస్ లెటర్ ఆంగ్లములో ఉంటుంది. అవసరాన్ని బట్టి, కొన్ని నెలల తర్వాత ప్రాంతీయ భాషలలో న్యూస్ లెటర్ విడుదల ఆలోచించవచ్చు.

రాబోవు తరాల బాధ్యత వహించే యువజనుల మదిలో సంస్థ గురించి, ఆధ్యాత్మికం గురించి సరియైన విజ్ఞానము అందించాలనే సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మీ సహాయ సహకారాలు అభ్యర్థిస్తూ...

సదా సాయి సేవలో

ఇట్లు

P. Venkat Rao

పి.వెంకట్రావ్